మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 26 ఫిబ్రవరి 2025 పేజీలు 8

### వారిని బయటకు తీసుకరావడానికి

# సర్వశక్తులు ఉపయోగిస్తాం

**- మంత్రుల బృందం**

**- సహాయ చర్యలలో భాగస్వామ్యమైన శాఖలు, సంస్థలతో సమీక్ష సమావేశం**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** శ్రీశైలం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాద సంఘటనలు చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావడానికి దేశంలో అందు బాటులో ఉన్న అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయోగిం చుకొనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణా రావు లు స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆద్వర్యంలోని మంత్రులబృందం నేడు ఎస్ ఎల్ బి సి ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయ కార్యక్రమాలను నేడు స్వయంగా అంచనా వేశారు. అనంతరం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణలు ప్రాజెక్ట్ స్థలంలోని జేపి కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రమాద సంఘటన జరిగిన విధానాన్నిరాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్ తోసహా సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ, ఈ సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న వివిధ ఏజెన్సీల ప్రతినిధులు వివరించారు. ఎస్.ఎల్బీ.సి సంఘటన స్థలంలో 40 నుండి 50 మీటర్ల మేర బురద నిండుకుందని తెలిపారు. ఈ దుర్ఘటనలో 42 మంది సురక్షితంగా బయటికి రాగా, 8 మంది లోపల చిక్కుకున్నారని వివరించారు. బురద నీటిని వెలికి తీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నామని వివరించారు. ఎడమకాలువ టన్నెల్ లో 11 కిలోమీటర్ల తర్వాత నీటితో కలిగివుందని, అయినప్పటికీ 11 .5 కిలోమీటర్ల దూరం వరకు వివిధ ఏజెన్సీల రక్షణ బృందాలు వెళ్లగలిగాయని వివరించారు. 13 .50 కిలోమీటర్ల వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బీ.ఎం ) ఉందని, అక్కడికి వెళ్లే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నామని అన్నారు. ఇక్కడినుండి ఎయిర్ సప్లై పైప్ లైన్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైనదని అన్నారు. సొరంగంలో ఎంత దూరం వరకు బురద, నీరు ఉందనేది జీ.ఎస్.ఐ., ఎం.జీ.ఆర్.ఐ లు అధ్యయనం చేస్తున్నాయని వెల్లడించారు. చివరి 40 మీటర్లలో నీరు, బురద మట్టి తో ఉందని ఏవిధమైన రాళ్లు, ఇతర ఘన పదార్థాలు ఉన్నట్టు కనిపించడం లేదని స్పష్టం చేశారు. 15 అడుగుల ఎత్తులో, 200 మీటర్ల వరకు ఈ బురద ఉందని అన్నారు. ప్రస్తుతం టన్నెల్ లో 10 వేల ఘనపుటడుగుల (క్యూబిక్ మీటర్లు ) బురద ఉందని ప్రాథమికంగా అంచనా వేశామని, ఈ బురదనీటిని బయటికి తీయడమే ప్రధాన సవాలుగా ఉందని పేర్కొన్నారు. కన్వేయర్ బెల్ట్ కు మరమత్తులు జరుగుతున్నాయని, ఈ కన్వేయర్ బెల్ట్ కు రేపు సాయంత్రం లేదా ఎల్లుండి లోగా మరమత్తులు పూర్తవుతాయని తెలిపారు. ఈ కన్వేయర్ బెల్ట్ ద్వారా గంటకు 800 టన్నుల ఘణపుతడుల బురదను బయటికి తీయ వచ్చని అన్నారు. వీటిని మరింత త్వరిత గతిన వెలికి తీయడానికి అక్కడికి వెళ్లగలిగే జేసీపీ లను తీసుకు పోయేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టన్నెల్ లో గంటకు 3600 నుండి 5000 లీటర్ల ఊట నీరు వస్తుందని తెలిపారు. లోపలినుండి నీటితోపాటు, బురదను కూడా బయటికి తీయడానికి ఒకే పైప్ లైన్ వినియోగించనున్నామని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణా శాఖ స్పెషల్ సి.ఎస్. అర్విండ్ కుమార్, %ూణజూ% సీఎండీ ముషరాఫ్ అలీ, స్పెషల్ ఆఫీసర్ ఈ. శ్రీధర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, %×+% చౌహన్, %ాడు% టన్నెల్ రంగ నిపుణులు క్రిస్ కూపర్, రాబిన్స్ కంపెనీ ప్రతినిధి గ్రేన్ మేకర్డ్, ఉత్తరాకండ్‌లో ఇలాంటి దుర్గటనలో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన నిపుణుల బృందం, మిగతా 2లో



## యువత ఏయే నైపుణ్యాలపై ఆసక్తి కలిగి ఉన్నారో గుర్తించి వారి జాబితా సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**



**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వృత్తి నైపుణ్య అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువతకు శిక్షణ ఇచ్చి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు ఆసక్తి ఉన్న రంగాలను గుర్తించి, ఆ రంగాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్లు అందిస్తున్న కోర్సుల వివరాలను సేకరించి,ఒక వారంలో నివేదిక సమర్పించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారికి ఆదేశించారు. యువత ఏయే నైపుణ్యాలపై ఆసక్తి కలిగి ఉన్నారో గుర్తించి వారి జాబితా సిద్ధం చేయాలని డీఆర్డీఓకు ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుత అవసరాలను దృష్టిలో పెట్టుకొని డిమాండ్ ఉన్న కోర్సులను ఎంపిక చేయాలాని, సంబంధిత అన్ని శాఖలు తమ పరిధిలో ఆసక్తి ఉన్న అభ్యర్థులను గుర్తించి, వారికి తగిన శిక్షణా కార్యక్రమాలను రూపొందించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అవకాశాలను విస్తృ తంగా అందించేందుకు నైపుణ్య శిక్షణ కీలకమని, అందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక, జి.యం ఇండస్ట్రీస్ రామ లింగేశ్వర్ గౌడ్, మిగతా 2లో

## ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

**- కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారు లను ఆదేశించారు. మంగ ళవారం జిల్లా కలెక్టరేట్ వీడి యో కాన్ఫరెన్స్ హాల్లో ఇందిర మ్మ ఇండ్లు త్రాగునీరు ఎన్ఆర్ఈజీఎస్ పనులపై అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శివ రాత్రి పండుగ తర్వాత ఇంది రమ్మ ఇండ్ల పనుల గ్రౌండ్ పూర్తి చేయాలని ఆదేశిం చారు. అర్హత ఉన్న వారిని జాబితాలో చేర్చాలన్నారు. పరిశీలన పూర్తి అయ్యాక ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తారని తప్పులు లేకుండా జాబితా సిద్ధం చేయాలన్నారు. ఇంది రమ్మ ఇండ్ల బేస్మెంట్ లెవెల్ మార్చి 10 లోపు పూర్తి చేయాలన్నారు. త్రాగునీరు గురించి మాట్లాడుతూ జిల్లా లో రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎక్కడ త్రాగునీటి సమస్యలేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మోటార్లు అందుబాటులో ఉంచుకోవాలని మరమ్మత్తులు ఉంటే చేయించాలన్నారు. వేసవి దృశ్య ప్రణాళిక బద్ధంగా ముం దుకు సాగాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో ట్యాం కర్లను మరమ్మత్తులు చేయిం చుకోవాలన్నారు. ప్రైవేట్ బోర్వెల్స్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూడాల న్నారు. కొత్త మోటర్లు అవస రమైతే ప్రతిపాదనలు పంపా లని ఆదేశించారు. త్రాగునీరు ఉదయం 6 గంటలకల్లా గ్రామాలకు సరఫరా అయ్యేలా

### రెస్క్యూ టీం కొనసాగిస్తున్న సహాయక చర్యలకు


# ఆటంకం కలిగిస్తున్న బురద నీరు

**- సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న మంత్రులు**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోగల దోమల పెంట లోని ఎస్ఎల్బీసీ సొరంగంలో పనిచేస్తున్న 8 మంది సిబ్బందిని ఆచూకీ కోసం గత నాలుగు రోజులుగా రెస్క్యూ టీం, ఆర్మీ సిబ్బంది, సింగరేణి సిబ్బంది, ఎనిమిది మందిని కాపాడేందుకు శతవిధాల ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మంగళవారం మధ్యాహ్నం ఘటనా స్థలానికి చేరుకుని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎనిమిది మందిని రక్షించేందుకు గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న సహాయక చర్యలపై అధికారులతో మాట్లాడారు. సహక చర్యల్లో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ సింగరేణి ఆర్మీ నేవీ ఇతర రెస్క్యూ బృందాలు చేపడుతున్న చర్య వారికి ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులు తదితర అంశాలపై మంత్రుల బృందం చర్చిస్తుంది ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ వరంగల్ లో ప్రకృతి విపత్తి ద్వారా ప్రమాద గడ్డం చోటుచేసుకుందని ప్రతిపక్షాలు ఘటనపై ప్రభుత్వ నిర్లక్ష్యమేనని దిగజారుడు మాటలు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహా సూచనల మేరకు ప్రభుత్వం మంత్రుల బృందం ఎనిమిది మంది సిబ్బంది ప్రాణాలను కాపాడేందుకు అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. గతంలో జరిగిన ఇలాంటి విపత్కర సంఘటనలు చోటు చేసుకున్న సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడేందుకు సర్వసక్తులు ప్రభుత్వం నుంచి కృషి చేస్తున్నామన్నారు సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని మిగతా 2లో





## సర్వశక్తులు ఉపయోగిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

జేపీకి చెందిన పంకజ్ గౌర్, నేవీ కి చెందిన మరికోస్, ప్రసాద్, ఆర్మీ కల్నల్ వికాస్, కల్నల్ సురేష్, మెర్క్ డైరెక్టర్ అన్న కల్లు, %బీఎ×ణజూ (బీఫ్ఱశీఱఖ్రీ ఫ్రఱస్త్రఫ్పఱుం అఱటతీఱ ఎవజ) ,చీణ=ఖీ% కమాండెంట్ ప్రసన్న, అగ్నిమాపక శాఖ రీజినల్ ఫెయిర్ ఆఫీసర్ సుధాకర్ రావు, హైడ్రా కు చెందిన పాపయ్య,%ాజజూ% అధికారి సదానందం,, ఉత్తర కాశీ టన్నెల్ రెస్క్యూ ర్యాట్ మైనర్స్ గ్రూప్ ప్రతినిధి ఫిరోజ్ కురేషి, నవయుగకు చెందిన %జీఖూచీ% కుమార్, ఇతర ఉన్నతాధికారుల బృందం హాజరయ్యారు.

## యువత ఏయే నైపుణ్యాలపై ఆసక్తి కలిగి ఉన్నారో గుర్తించి వారి జాబితా సిద్ధం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎల్డియం అయ్యప్పు రెడ్డి, బిసి సంక్షేమ అధికారి రమేష్ బాబు, లేబర్ సహాయ సంచాలకులు మహేష్, వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ, ఐటిఐ వైస్ ప్రిన్సిపల్ కలీం, మెప్మా అధికారులు, ఎన్.జి.ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకోవా లన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ గురించి మాట్లాడుతూ గ్రామా లలో కూలీలకు ఉపాధి కల్పిం చేలా అవగాహన కల్పించా న్నారు. పనులు జరిగే చోట త్రాగునీటి వసతి కల్పించాల ని, పంచాయితీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని తెలి పారు. వేసవి దృష్ట్యా ఉదయ మే ఉపాధి పనులు ప్రారంభిం చాలని తెలిపారు. సరైన యాక్షన్ ప్లాన్ తో ఉపాధి హామీ పనులు చేయాల న్నారు. నర్సరీ అవెన్యూ ప్లాంటేషన్ చేసేందుకు ఇప్ప టినుండి చర్యలు తీసుకోవా లన్నారు. రోడ్ల వైపు చెట్లు నాటేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్, ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, జడ్పీ సీఈవో, డి. ఆర్. డి. ఓ. డి. పి. ఓ.ఎంపీడీవో ఎంపీవో లు పాల్గొన్నారు.

## ఆటంకం కలిగిస్తున్న బురద నీరు

(మొదటిపేజీ తరువాయి)

కాపాడే ప్రయత్నం జరుగుతుందని అట్టి సహాయక చర్యలకు బురద నీరు ఆటంకం కలిగిస్తుందని అన్నారు. ఎస్ఎల్బిసి పైభాగం సైడ్ నుంచి డ్రిల్ చేసే ఆలోచన చేస్తే ఎలాంటి ఫలితాలు ఉంటాయి. తీసుకోవాల్సిన సేఫ్టీ జాగ్రత్తలపై చర్యలు జరుగుతున్నాయన్నారు. భారత సరిహద్దు దళాల జనరల్ కర్నూల్ సింగ్ తో ఫోన్ ద్వారా సంప్రదింపులు చేశామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెల్లడిం చారు. ఘటనపై వివరించిన సందర్భంగా ఇంతవరకు ఇలాంటి భయంకర దుర్ఘటన ఎక్కడ చోటు చేసుకోలేదని వారు అన్నట్లు తెలిపారు. అయినా తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.

## వనపర్తి జిల్లా ఏ ఈ ఓ ల సంఘం జిల్లా అధ్యక్షుడి గా బి నంద కిషోర్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మంగళ వారం వనపర్తి జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏఈఓల సమస్యల సాధనే ధ్యేయంగా ఈ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందనీ జిల్లా ప్రెసిడెంట్గా నందకిషోర్ రెడ్డి తెలిపారు కార్యవర్గఅసోసియేట్ ప్రెసిడెంట్ ఫెరోస్, ట్రెజరర్గా మోహన్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ గా అనిత, శైలజ, జనరల్ సెక్రెటరీగా సంతోషమరియు కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

## చిన్ననాటి పాఠశాల గుర్తుగా పదవ తరగతి విద్యార్థులకు, ప్యాడ్లు పెన్నులు, అందజేత

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కోయిల్సాగర్ గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయ కుడు చందు గౌడ్, సోదరిమని చంద్రకళ, శ్రీనివాస్ గౌడ్ దంపతులు తాము బాల్యంలో చదువుకున్న పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు ప్యాడ్స్ అందజ శారు. వారు మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువును పూర్తి చేసుకున్న మని ఈరోజు.ఒక మంచి స్థాయి లో ఉన్నామంటే అందుకు కారణం మాకు విద్యను నేర్పిన గురువులేనని ఆ గురువులకు మేము ఎప్పుడు రుణపడి ఉంటామని, చిన్ననాటి విషయం గుర్తు చేసుకుంటూ, మార్చిలో జరగబోయే పదవ తరగతి విద్యార్థులకు తమ వంతు సహాయంగా 40 మంది విద్యార్థులకు, ప్యాడ్లు, పెన్ను లు, పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల హెచ్ఎం రమేష్ నాయక్ మాట్లాడు తూ శ్రమ పట్టుదలతో చదువుకొని, జిల్లా స్థాయిలో ఉత్తీర్ణులై పాఠశాలకు గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేందర్, రామకృష్ణారెడ్డి , పిటి.కనకప్ప , సుదర్శన్, స్వరూపు రాణి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# శివరాత్రిని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు

### -116 దేవాలయాలకు 22 రకాల పూజ సామాగ్రి పంపిణీ -సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈ నెల 26న మహా శివరాత్రిని పురస్కరించుకొని నేనుసైతం స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో పూజా సామాగ్రిని సోమవారం పంపిణీ చేసినట్లు సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధూప, దీప, నైవేద్యానికి నోచుకోని శివాలయాలతో పాటు పలు పురాతన దేవాలయాలకు తమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పూజా సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న శివాలయం,శెట్టి కాంప్లెక్స్ సమీపంలోని శివ ఆంజనేయస్వామి దేవాలయం, మోతినగర్ లోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాథ స్వామి, హనుమాన్, శ్రీ కాలభైరవ స్వామి దేవాలయం, రైల్వే స్టేషన్ సమీపంలోని శివ ఆంజనేయ స్వామి దేవాలయం, ఏనుగొండలోని హనుమాన్ దేవాలయం, భూత్పూర్లోని ముని రంగస్వామి దేవాలయం, మూసాపేట మండలంలోని శివాలయం, హనుమాన్ దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంతో పాటు శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంతో పాటు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాతో పాటు ఇతర జిల్లాలోనూ 116 దేవాలయాల్లో 22 రకాల పూజ సామాగ్రిని పంపిణీ చేశామన్నారు. నారాయణపేట, గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలతో పాటు రంగారెడ్డి, నల్గొండ, వరంగల్, హైదరాబాద్, కరీంనగర్ జిల్లాలలో ఈ పూజ సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు దేవాలయంలో నిత్య పూజకు అవసరమయ్యే ధూపం, దీపం నూనె, కర్పూరం, అగరవత్తులతో పూజకు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఏ ఒక్కరి నుండి చందాలు వసూలు చేయకుండా స్వచ్ఛందంగా తమ సంస్థ ఆధ్వర్యంలో దాదాపు రెండు, మూడు నెలలకు సరిపడా పూజా సామాగ్రిని పలు దేవాలయాలకు పంపిణీ చేసినట్లు అయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కొంగరి పవన్ కుమార్, దోమ శేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆటో రాము, రాజేష్, శేఖర్, గద్దం మయూ, అస్కాని నరేందర్, కొంగరి శీను, రెయిన్ బో శ్రీనివాస్, ఈరన్న, కృష్ణారెడ్డి, పూజారులు రవీంద్ర చారి, భూషణ్, శంకరయ్య, ప్రవీణ్ లతో పాటు ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఉమామహేశ్వరాలయం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం కోసం పట్టణ కేంద్రంలోని ఆజాద్ నగర్ లో వెలసిన అతి పురాతనమైన శ్రీ ఉమామహేశ్వరాలయం ముస్తాబయ్యింది. ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు .మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నేడు తెల్లవారుజామున 4 గంటలకు మహా రుద్రాభిషేకం జరుగనున్నట్లు ఆలయ అర్చకులు సిద్దిరామయ్య స్వామి తెలిపారు. అనంతరం భక్తుల చేత అభిషేకాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. రాత్రి 9:30 గంటలకు శ్రీ ఉమామహేశ్వరుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు .అనంతరం భజన ,జాగరణ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. అర్ధరాత్రి 11:40 గంటల నుండి 12 :20 గంటల మధ్య ఉద్భవలింగ అభిషేక కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ ఉమామహేశ్వరాలయం లో జరగనున్న రుద్రాభిషేకం, అభిషేకం ,శ్రీ ఉమామహేశ్వరుల కళ్యాణ మహోత్సవం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ శ్రీ ఉమామహేశ్వరుల కృపకు పాత్రులు కావల్సిందిగా ఆలయం కమిటీ సభ్యులు అక్కల సత్యనారాయణ, బి. ఆంజనేయులు సూర్య ,సి.వి. ఆంజనేయులు ,బి .శ్రీనివాసులు ,పోలేపల్లి అనంతకుమార్ విజ్ఞప్తి చేశారు .గురువారం రోజు మహాశివరాత్రి అమావాస్య సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున 4:00 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం జరుగుతుందన్నారు. అనంతరం 12 గంటలకు మహా మంగళహారతి భజన కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. మధ్యాహ్నం ఒకటి గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. ఈ వేడుకలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనవలసినదిగా వారు విజ్ఞప్తి చేశారు.

# బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతో మాటున అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంలో 2 లక్షల రుణమాఫీ కాలేదు రైతులు మరియు కౌలు రైతులకు రైతు భరోసా 15000/- ఇవ్వలేదు రైతు కూలీలకు 12000/-లేదని నిరుద్యోగులకు 4 నిరుద్యోగ భృతి లేదు డిగ్రీ విద్య విద్యార్థులకు స్కూటీ రాలేదు కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం లేదు మహాలక్ష్మి పేరిట మహిళలకు 2500/- పథకాలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని, అధికారంలోకి వస్తే ఉచితంగా %ూ.=.ూ% ర చేస్తామని నేడు డబ్బులు వసూలు చేస్తున్నారని జూనియర్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్ల కొరత తీవ్రంగా ఉందని ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు పూర్తి చేస్తామని కేవలం 20 వేలకు పరిమితమయ్యారని హామీల అమలు చేతకాక రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని, వనపర్తిలో సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి%డ% ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మధ్య విభేదాలు బగ్గుమన్నాయని ఎమ్మెల్యే మెగా రెడ్డి బోగస్ శంకుస్థాపనలు చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారని కాంగ్రెస్ వర్గ పోరులో వనపర్తి అభివృద్ధిలో కుంటుపడిందని తీవ్రంగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని కెసిఆర్ పాలనలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి కాకుండానే వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసి శంకుస్థాపనలపేట హడావిడి చేశారు కానీ మోటర్లు మునిగిపోయి కాలిపోయిన పట్టించుకోని కారణంగానే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టారని కాంగ్రెస్ కూడా సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆ నిర్లక్ష్య ఫలితమే ఎస్ఎల్బీసీ టన్నెల్ లో పనిచేసే కార్మికులు మూడు రోజులుగా ఆచూకీ లేకపోయినా ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ధ్యాస తప్ప ప్రజల ప్రాణాల పైన లేదని కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో జమ్మూకాశ్మీర్ హిమాచల్ ప్రదేశ్ సిక్కిం తదితర రాష్ట్రాలలో అత్యాధునిక సాంకేతికతతో టన్నెల్ నిర్మాణాలు పూర్తయి వినియోగంలోకి వచ్చాయని కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమే నేటి ప్రమాదానికి కారణమని ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర మేల్కొని పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేశామని ఉత్తర కుమార ప్రగల్బాలు పలుకుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 56% ఉన్న బీసీలు పదేళ్లలో 10 శాతం తగ్గి 46% గా చూపిస్తున్నారని 13 శాతం ఉన్న ఓసీలను 23% గా చూపిస్తున్నారని కులగనన పేరుతో బీసీలలో కులాల మధ్య కుంపట్లు రాజేశారని ఎస్సీ వర్గీకరణలో మాదిగ మాలల మరియు మాదిగ ఉపకులా సబెతుకమైన న్యాయమందించకుండా తగాదాలు సృష్టించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులగనన కుంపట్లతో చలికాచుకుంటుందని చివరకు ఆ అగ్నికి కాంగ్రెస్ పార్టీ ఆహుతైపోతుందని పేర్కొన్నారు.పాత్రికేయ సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న బిఆర్ఎస్ నాయకుడి కుమారుడుని పరామర్శించిన అల్లంపూర్ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గ అయిజ మున్సిపాలిటీ కేంద్రం లోనీ తుపత్రాల గ్రామంలో తుపత్రాల బుడ్డన్న కుమారుడు పరశురాముడు గత కొన్ని నెలలుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మరియు అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు తుపత్రాల బుడ్డన్న ఇంటికి వెళ్లి పరశు రాముడి పరామర్శిస్తూ ఆరోగ్య సమస్యలను తెలుసుకుంటూ, ఆయనకు ధైర్యం చెప్పుతూ తొందరగా నీ ఆరోగ్యం మెరుగుపడాలని పరశురాముడు తో అన్నారు. బిఆర్ఎస్ నాయకులకు కానీ కార్యకర్తలకు కానీ ఎటువంటి ఆపద వచ్చిన పార్టీ అండగా ఉంటుందని పార్టీ తరపున మీకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమం లో అయిజ మండల మరియు అయిజ టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించాలి

### - బీసీకులాల ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ ఎంఎం గౌడ్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న 5 ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించాలని బిసి కులాల ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం బి ఎల్ పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆదిలాబాద్, నిజామాబాదు, కరీంనగర్, మెదక్, పట్టభద్రుల నుండి ఖమ్మం, వరంగల్, నల్లగొండ, ఉపాధ్యాయుల నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న బీసీ కులాల అభ్యర్థులను గెలిపించాలని, ఇంత ఉద్యుతంగా బిసి ఉద్యమం జరుగుతున్నప్పటికీ కాంగ్రెస్ బిజెపి పార్టీలు రెడ్డి అభ్యర్థుల నిలబెట్టి కార్పొరేట్ విద్యాసంస్థలైనటువంటి స్కూల్స్, కాలేజీల, దగ్గర డబ్బులు తీసుకొని ,వారికి ముట్టజెప్పి ఆడబ్బు మూటలను వెదజల్లి, గెలిచిన తర్వాత బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీల, విద్యార్థుల పేద ప్రజల రక్తాన్ని కష్టాన్ని ఫీజుల రూపంలో జలగలాగా పీక్క తింటున్నారని ,ఆ కార్పొరేట్ విద్యాసంస్థలకు కళ్లెం వేయడానికి, దోపిడిని అరికట్టడానికి ,పార్టీలకతీతంగా మన ఓటు మనమే వేసుకుందాం! మన బీసీల బిడ్డలకే వేద్దాం !ఓటు చీలిపోకూడదు! అని పిలుపునిచ్చారు.డబ్బుకు విద్యావంతులైన బీసీ కులాల ఓటర్లు లొంగకూడదని, బీసీ వాదాన్ని గెలిపించాలని యం యం గౌడ్ పట్టభద్రులను కోరారు ,ఈ ఎన్నికలలో బీసీ కులాల అభ్యర్థులు ఓడిపోతే బీసీ ఉద్యమం అసలే లేనే లేదని, రెడ్డి సామాజిక వర్గాలు నిరూపించుకున్నట్లు అవుతుందని ఆయన అన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ, ఏపీఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులను మంగళవారం మండల పరిధిలోని రుద్రారం,నవాబుపేట్,బంగ్రంపల్లి గ్రామాలలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో,కూలీల హాజరు పట్టికలను,పని జరుగుతున్న తీరును,నర్సరీలో మొక్కల పెంపకమును,ఎంపీడీవో జయరాం నాయక్,ఏపీఓ జ్యోతి పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎండాకాలం వస్తుంది కాబట్టి ఉదయం సమయంలో పనులు పూర్తి చేసుకోవాలని,ఫీల్డ్ అసిస్టెంట్స్ ఇచ్చే కొలతల ప్రకారం పనులు చేసుకోవాలని,సరియైన విధంగా పనులు చేసే రోజుకు రూ.300 వరకు వేతనం వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపాధి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పట్ల ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం : సింగిరెడ్డి పరమేశ్వర్




**పాలమూరు మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణ పట్ల ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని దళిత రత్న సింగిరెడ్డి పరమేశ్వర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని బుద్ధ భవన్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన మాదిగ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 30 ఏండ్ల ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ అసెంబ్లీలో చేసిన ప్రకటన మాదిగ ఉపకులాలకు నూతన ఉత్తేజాన్ని ఇచ్చిందన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప కమిటీ వేయడం అభినందనీయం అని,జ్యూడిషియల్ ఇబ్బందులు రాకుండా సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి శమీమ్ అక్తర్ (ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్) ఆధ్వర్యంలో జ్యూడిషియల్ కమిటీ కూడా వేశారని తెలిపారు. వర్గీకరణ ఉద్యమానికి ముగింపు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మార్చి నెలలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టం చేసి మాదిగ ఉద్యోగ నియామకాలు త్వరగా చేపట్టి దళిత వర్గాలకు న్యాయం చేయాలనీ కోరారు. మంత్రి దామోదర రాజ నర్సింహాను విమర్శించే నైతిక హక్కు మందకృష్ణకు లేదన్నారు. మంద కృష్ణ చేసిన ఉద్యమం పట్ల గర్విస్తున్నామని,జాతిని రెచ్చ గొట్టే వైఖరిమార్చుకోవాలని,లేదంటే మందకృష్ణను జాతి ద్రోహిగా గుర్తించుకోవాల్సి వస్తుందని విజ్ఞప్తి చేశారు.మతోన్మాద బిజెపితో బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలని, మాదిగ జాతికి మేలుచేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞత సభ నిర్వహించి జాతి ఆత్మగౌరవాన్ని చాటుకోవాలని సూచించారు. సమావేశంలో మాదిగ సంఘాల ప్రతినిధులు, మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీది గోపాలకృష్ణ, బహుజన మహనీయుల శోభయాత్ర ఉమ్మడి జిల్లా కన్వీనర్ పాతూరు రమేష్, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బుర్ర సురేష్, దినేష్, బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పడకంటి యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరు గిరి,కార్యదర్శి శిరసాని నరసింహులు, విద్యార్థి నాయకులు జీవరత్నం, రాజు పాల్గొన్నారు.

## మహిళ సాధికారతకు ఆర్థిక అక్షరాస్యత అవసరం

### - ఎస్బిఐ లింగాల బ్యాంకు మేనేజర్ మృదల్ మోహన్



**లింగాల,మేజర్ న్యూస్:** మహిళ సాధికారత సాధించడానికి ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరమని లింగాల బ్రాంచ్ ఎస్బిఐ మేనేజర్ మృదల్ మోహన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సూరాపూర్ గ్రామంలో లింగాల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ఆర్బిఐ అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా 'పొదుపు చేసే మహిళా సాధిస్తుంది ఘనత' అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీతాలు తీసుకునే వారు, వ్యాపారాలు చేసేవారు, గృహిణులు సురక్షితమైన పొదుపు మార్గాలను ఎంచుకొని భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు పొదుపు చేసుకోవాలన్నారు. మహిళలు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకొని ఆర్థిక బలోపేతం అయినప్పుడే మహిళా సాధికారికత సాధ్యమన్నారు. గ్రామీణ ప్రాంతాలకు సైతం బ్యాంకు సేవలను విస్తృత పరిచి సులువైన రీతిలో బ్యాంకు సేవలు పొందడానికి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ప్రైవేట్ సంస్థలు, వ్యక్తుల నుంచి తీసుకుంటే అధిక వడ్డీలు వసూలు చేసి ఆర్థికంగా నష్టం కలుగుతుందనే తదితర విషయాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో లింగాల సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు మన్సూర్, రూపేష్ శ్రీశైలం, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, హెల్త్ సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్లు మహమ్మద్ బి, యశోద తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన

### - జూనియర్,డిగ్రీ, ఇంజి నీరింగ్ కళాశాలలో కార్యక్రమాలు - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**పాలమూరు మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాల పట్ల జిల్లాలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సూచించారు. జిల్లాలోని జూనియర్ ,డిగ్రీ కళాశాలలతో పాటు ఇంజినీరింగ్ కళాశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల, సైకోట్రోపిక్ పదార్థాల నియంత్రణ పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాంటీ డ్రగ్ కమిటీ ప్రతి కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, కళాశాలలో ఎవరైనా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం ,రవాణా ఉంటే వారిని గుర్తించాలన్నారు. ఎస్.వి.ఎస్.మెడికల్ కళాశాల,ప్రభుత్వ మెడికల్ కళాశాల లో మాదక ద్రవ్యాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.గంజాయి సాగు చేయకుండా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ మాదక ద్రవ్యాల రవాణా,వినియోగం పై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయాలని, పాన్ షాప్ లపై దృష్టి పెట్టాలన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీ లు నిర్వహించాలని ఆదేశించారు.సమావేశం లో అదనపు ఎస్.పి.రాములు,ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్ రెడ్డి, డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి శశికాంత్, ఏ.ఎం.ఓ దుంకుడు శ్రీనివాస్,అటవీ శాఖ,కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## అయిజ మండల వ్యవసాయ కార్యాలయం సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లాలోని అయిజ మండల లోని వ్యవసాయ కార్యాల యన్ని మరియు సింగిల్ విండో కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ సందర్శించి అక్కడికి వచ్చినటువంటి రైతులతో వివిధ వ్యవసాయ పథకాల గురించి అనగా రైతు భరోసా, పీఎం కిసాన్ , పంట నమోదు వంటి వాటి పైన వినతి పత్రాలు పరిశీలించారు, మండలంలోని వివిధ గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రివ్యూ మీటింగ్ తీసుకున్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలి అని సూచించారు. ప్రభుత్వం దగ్గర సంతృప్తికరమైన రసాయనిక ఎరువుల నిలువలు ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్ అన్నారు. ఆ వెంటనే పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఫర్టిలైజర్ గోదాము ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి మల్లేష్, ఫర్టిలైజర్ ఇంచార్జ్ శ్రీనివాస్ రికార్డులను అధికారులకు చూపించారు.తదుపరి సక్రియనాయక్ స్టాక్ రిజిస్టర్ లోని స్టాకు కు గోదాంలో విలువలు సక్రమంగా ఉన్నాయని, ఇంకా అవసరమైతే ఇండెంట్ పెట్టి వెంటనే స్టాకును అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు రసాయనిక ఎరువులు అందుబాటులో ఉంచి ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఫర్టిలైజర్ స్టాకును సిద్ధం చేసుకోవాలని, మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాల యజమానులంతా అప్రమత్తంగా ఉండాలని, ఫర్టిలైజర్ దొరకడం లేదని ఫిర్యాదు వస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన 266.50 లకే యూరియా బస్తా విక్రయించాలని, కానీ ఇంతకుమించి అమ్ముతున్నట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారిపై ఖచ్చితంగా చర్యలు ఉంటాయని మండలంలోని ఫర్టిలైజర్ యజమానులను హెచ్చరించారు. డిఏఓ వెంట మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ ఇతర అధికారులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
26 ఫిబ్రవరి 2025

## మహాశివరాత్రికి ముస్తాబైన క్షయక్షేత్రాలు



**అచ్చంపేట మేనేజర్‌న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని స్వయవక్షేత్రాలైన శ్రీ ఉమామహేశ్వరం, అచ్చంపేట పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం, శ్రీభక్త మార్కండేయ ఆలయం, శ్రీ భ్రమరాంబ ఆలయం, విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్నాయి. అచ్చంపేట మండలంలోని శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారని, మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## కలిసికట్టుగా బిజెపిని బలోపేతం చేయాలి

### - స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించాలి

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో అందరం కలిసికట్టుగా పని చేసి బిజెపిని బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాలు దక్కించుకోనీ పట్టు సాధించాలనీ బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అన్నారు.మంగళవారం జిల్లా బిజెపి నూతన అద్యక్షుడు అయిన సందర్భంగా ఆయ నను జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సత్య యాదవ్ మాట్లాడుతూ సభ్యత్వ బూత్ కమిటీల ఏర్పాటులో బిజెపి ఎంతో సమర్థవంతంగా నిర్వహిం చిందని పార్టీకి ముల స్తంభా లుగా బూత్ అధ్యక్షులు నడుచుకోవాలని అన్నారు.త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేస్తూ విజయం సాధించాలని పిలుపు నిచ్చా రు.నరేంద్రమోడీ పనితీరుని చూసి ప్రజలు బిజెపినీ ఆదరిస్తున్నారని అన్నారు. మనం ప్రజలకు చెరువఆయ్యి ప్రజల మన్నన పొందేందుకు మనమం దరము కృషి చేయా లని కోరారు.ఈ కార్యక్రమ ములో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,జిల్లా బిజెపి కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,మాజీ పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, అపిరెడ్డి పల్లి రాము,సి.హన్మంతు రావు,పి.శ్రీనివాస్ రెడ్డి,దత్తు,సంతోష్,బాబు,గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోగల బొమ్మనపల్లి ఎంపీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. మండల విద్యాధికారిగా కనికటి అంజలి, ఎంఈఓ గా శ్రీలత, కనికటి అక్షిత, కలెక్టర్గా ముప్పాళ్ళ తేజశ్రీ, ఆర్జేడిగా మిడిదొడ్డి భానుప్రియ తమ విధులను చక్కగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొని ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు.

# మహిళలు పురుషులతో సమానంగా అన్నీ రంగాలలో ఎదగాలి : జిల్లాఎస్పీ

### - ఆడపిల్లలపై చిన్న చూపు వద్దు అడ్డంకులను, కష్టాలను అసమానతలను అదిగమిస్తూ ముందుకు సాగాలి





**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** మహిళలు ఏలాంటి వేధింపులకు గురి కావద్దని, ఏలాంటి వేదింపులకు నిరాదరణకు గురైన బాధిత మహిళలు, బాలికలు మౌనం వీడి నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకొచ్చి వేధింపుల నుండి బయట పడాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.మంగళవారం రోజు ప్రధానమంత్రి 2015 జనవరి 22న భేటీ బచావో - బేటి పడావో కార్యక్రమాన్ని ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జనవరి 22 నుంచి మార్చి 8 వరకు మహిళా సాధికారత అమ్మాయిల సంరక్షణ సాధికారతపై దేశవ్యాప్తంగా వారోత్సవ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అందులో భాగంగానే భేటీ బచావో - భేటీ పడావో వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు, మహిళ పోలీసు సిబ్బందితో ఏర్పాటు చేసిన బైకు ర్యాలీని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ శాఖల అధికారులతో కలిసి కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు.బైక్ ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ... మహిళలు అన్నీ రంగాలలో ఎదుగుతున్నారని, ఆడపిల్ల అనగానే చిన్న చూపు చూడకుండా తల్లిదండ్రులు ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా స్వేచ్ఛను ఇవ్వాలని, మగ పిల్లలతో సమానంగా చదివించాలని, అప్పుడే ఆడపిల్లలు మగ పిల్లలతో సమానంగా అన్నీ రంగాలలో దూసుకెలతారని అన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా మహిళల పురోగతి కూడా ఎంతో ప్రాధాన్యం వహిస్తున్నదని, ఒక మహిళా చదువుకొని వుంటే ఆమె తన పిల్లలకు సమాజం పట్ల అవగాహనే కల్పించే అవకాశం వుంటుంది కాబట్టి ఆడపిల్లలను చదివించాలని, ఎప్పటికప్పుడు తమ పిల్లలకు సమాజంలో జరుగుతున్న మంచి చెడుపై అవగాహన కల్పిస్తూ వుండాలని అన్నారు. ఒక ఆపదకర పరిస్థితి వస్తే వాటిని ఏవిధంగా ఎదురుకోవాలని, వాటిని ఎలా పరిష్కరించుకోవాలి అనే వాటిపై మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించాలని అన్నారు. కుటుంబ ఆర్థిక భారాలను సైతం నేడు స్త్రీ శక్తి లాగుతోందని, ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికీ తామేమీ తీసిపోమని చాటిచెపుతోందని. మేము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారని అడ్డంకులను, కష్టాలను, అసమానతలను ఆదిగమిస్తూ ముందుకు సాగాలని మహిళా సాధికారత యే జాతి సాధికారత అని కుటుంబానికి, సమాజానికి, దేశాభివృద్ధికి మహిళల సేవా, త్యాగం, కృషి చాలా అవసరమని అయన అన్నారు. మహిళలు ఏలాంటి వేదింపులకు గురైన ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే ఎవరైనా సరే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్ గాని డయల్ -100కు గాని సంబంధిత పోలీసు అధికారులకు పోన్ చేసి సమచారం అందించాలని వేధింపుల నుండి బయట పడాలని, బాదితుల వివరాలు గోప్యంగా ఉంచబడుతయని వారు తెలిపారు. వనపర్తి జిల్లాలో ప్రతి వెయ్యి మంది పురుషులలో కేవలం 888 మంది మహిళలు మాత్రమే ఉన్నారని ఈ ఆంతర్యాన్ని క్రమంగా తగ్గించే ప్రయత్నం చేయాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, వనపర్తి సీఐ, క్రిష్ణ, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్ వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి, సుధారాణి,జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి, రాంబాబు, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్, చెన్నామ్మ తామస్, సూపరిండెంట్ అరుంధతి, సీనియర్ అసిస్టెంట్, అఫ్సర్, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్, భాస్కర్, జండర్ స్పెషలిస్ట్, శ్రీవాణి,పోలీసు అధికారులు, సిబ్బంది మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్ పంపిణీ





**పాలమూరు మేజర్‌న్యూస్:** పదవ తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ కానుకగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మూడా చైర్మన్ , మాజీ మున్సిపల్ చైర్మన్లు మల్లు నరసింహారెడ్డి లక్ష్మణ్ యాదవ్ ఆనంద్ కుమార్ గౌడ్ మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పదవతరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు మంచిగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో కేవలం మహబూబ్ నగర్ నియోజకవర్గ విద్యార్థులకే డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ అందుబాటులోకి తెచ్చారని చెప్పారు. మహాత్మా గాంధీ రోడ్, మోడల్ బేసిక్, కుమ్మరవడి, టీడిగుట్ట, పోలీస్ లైన్, బీ.పి.హెచ్.ఎస్, ఎస్ ఎస్ గుట్ట, న్యూ టౌన్ ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డీఈఓ ప్రవీణ్ , సిఎంఓ బాలు యాదవ్, మాజీ కౌన్సిలర్లు జాజిమొగ్గల నరసింహులు, అంజద్, పాపారాయుడు, లక్ష్మణ్, హర్షద్ ఆలీ, రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, కాంగ్రెస్ నాయకులు సాయిబాబా, అవేజ్, గులాం జహీర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వరంలో నిర్వహించే నిత్య అన్నదానానికి దాతలు విరాళం



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మండల రంగాపురం గ్రామపంచాయతీ పరిధిలోగల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రాన్ని మంగళవారం ఇప్పకుంట గ్రామానికి చెందిన ఆడపాల వెంకటరెడ్డి వారి ధర్మపత్ని చిట్టెమ్మ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉమామహేశ్వర దేవస్థానం గతంలో కంటే చాలా అభివృద్ధి చెందిందని ఆలయ ప్రాంగణంలో నిర్వహించే అన్నదానం భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించే నిత్య అన్నదానానికి తన వంతుగా 11వేల రూపాయలు విరాళంగా శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డికి అందజేశారు. విరాళం అందించిన వెంకటరెడ్డి దంపతులను చైర్మన్ మాధవరెడ్డి శాలువా కప్పి సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ అభివృద్ధికి సహకరించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరావు, పాలకమండలి సభ్యులు పవన్, తదితరులు పాల్గొన్నారు.

## రేపు శ్రీశ్రీశ్రీ హంద్రిక జగలింగేశ్వర స్వామి జాతర మహోత్సవము



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ హంద్రిక జగలింగేశ్వర స్వామి జాతర మహోత్సవము రేపు అంగరంగా వైభవంగా జరగనున్నట్లు గుడి కమిటీ సభ్యులు తెలియజేశారు. పూజారి మల్లప్ప ఆద్వర్యంలో నేడు ఉదయం 9 గంటలకు పట్టణ పుర వీధుల గుండా జల్దిబిందే ఊరేగింపు నిర్వహించి రేపు జాతర బాగంగా అన్నదానం అగ్నిగుండం కార్యక్రమము ఉంటుందని అన్నారు. కాబట్టి స్వామి వారి భక్తులు ప్రజలు ఉదయాన్నే ఆలయానికి చేరుకొని భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకొని స్వామి కార్యక్రమాలన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు తెలంగాణ రాష్ట్ర బాస్కెట్ బాల్ అండర్ 16 బాలబాలికల జట్లకు ఎంపికలు



**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ మేజర్‌న్యూస్:** నేడు మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం మైదానంలో తెలంగాణ రాష్ట్ర బాస్కెట్ బాల్ అండర్ 16 బాలబాలికల జట్లకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మసూద్ బిన్ అహ్మద్ జాకీర్ అడ్వకేట్, నారుల్లా హైదర్ మంగళవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ ఎంపికలకు తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లాల నుండి 150 మంది బాలబాలికలు, 15 మంది సాంకేతిక అధికారులు హాజరు కావడానికి అవకాశాలు ఉన్నాయా అని పేర్కొన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని విధాలుగా ఏర్పాట్లను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైన క్రీడాకారులు 40వ జాతీయస్థాయి బాస్కెట్ బాల్ అండర్ 16 బాల బాలికల ఛాంపియన్ షిప్ పోటీలలో నివేదిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం చైర్మన్ మీరు అర్షద్ అలీ,మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం సభ్యులు కే శు భాన్ జి, మీర్ ఖలేదు అలీ, మహమ్మద్ ఇలియాస్, గోపాలకృష్ణ, ఫరూక్ మమకరం, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యాటన చేసిన అడ్డాకుల పాఠశాల విద్యార్థులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లాలో పీఎం శ్రీ పథకం ద్వారా ఎంపికైన అడ్డాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం క్షేత్ర పర్యాటన చేశారు. ఈ సందర్భంగా అడ్డాకుల గ్రామపంచాయతీ కార్యాలయం, తెలంగాణ గ్రామణ వికాస్ బ్యాంక్, పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. రోజువారి కార్యక్రమాల గూర్చి వివరాలు తెలుసుకున్నారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ పంచాయితీ విదులు, సిబ్బంది వివరాలు, ఆదాయ మార్గాలు తదితర వివరాలను గ్రామపంచాయతీ కార్యదర్శి సరస్వతిని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ వికాస్ బ్యాంకు సందర్శించిన విద్యార్థులు బ్యాంకు కార్యకలాపాలు, డిపాజిట్ ఓచర్, విత్ డ్రా ఒచర్ వడ్డీ వసూళ్లు ,తదితర వివరాలను బ్యాంక్ మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు. కేసులు ఎలా నమోదు చేసి, విచారణ ఎలా జరుగుతారన్న విషయాలు మరియు ఎఫ్ ఐ ఆర్ నమోదు తదితర వివరాలను అడ్డాకుల పోలీస్ స్టేషన్ కు సందర్శించిన విద్యార్థులు ఎస్సై శ్రీనివాసులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఎస్ఐ సానుకూలంగా స్పందించి సమాధానాలు చెప్పారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు షమీ,జుర్రు నారాయణయాదవ్, చంద్రకళ, మంజుల, ఆంజనేయులు, భాస్కర్ లు పాల్గొన్నారు.

# బౌరాపురంలో చెంచుల పండగ ప్రారంభం

- ప్రత్యేక బస్సుల్లో తరలి వెళ్లిన చెంచు గిరిజనులు
- చెంచుపెంటల్లో చెంచు బంధుమిత్రులతో పండుగ వాతావరణం
- ఆదివాసి సంస్కృతి కళారూపాల ప్రదర్శనకు ఏర్పాట్లు







**లింగాల,మేజర్‌న్యూస్:** నల్లమల అటవీ ప్రాంతంలోని బౌరాపురం చెంచు పెంటలో మహాశివరాత్రిని పురస్కరించు కుని చెంచు సంస్కృతి, సాంప్రాదాయలతో నిర్వహించుకునే చెంచుల జాతర మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతరకు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలనుండి ఆదివాసి చెంచులు గిరిజనేతర భక్తులు వస్తుండడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నీ రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఐటీడీ అధికారులు వివిధ శాఖల అధికారులను సమస్వయ పరుస్తు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఫర్హాబాద్ చౌరస్తా, పుల్లయ్య పల్లి, బౌరపూరం చెంచు పెంటలలో ఐదువేల లీటర్ల సామర్థ్యం గల త్రాగునీటి టాంకులను ఏర్పాటు చేశారు. రోడ్డు మరమత్తులను పూర్తి చేసి అప్పాపూర్ చెంచు పెంట వరకు అటునుండి బౌరపూరం వరకు ఆర్టిసీ బస్సు సౌకర్యం ప్రభుత్వం కల్పించింది. ప్రైవేటు వాహనాలు వెళ్ళుటకు అవకాశం కల్పించారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం, వివిధ స్థాల్ లను ఏర్పాటు చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అచ్చంపేట డీ ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఐ రవీందర్ పర్యవేక్షణలో లింగాల ఎస్సై నాగరాజు పటిష్టమైన బందోబస్తు చర్యలను ఏర్పాటు చేశారు. జాతరలో తొలి ఘట్టంగా ఒంటి వీరన్న స్వామికి చెంచు పూజారులు పూజలు నిర్వహించారు.అనంతరం అప్పాపూర్ నుంచి బౌరాపూర్ వరకు భ్రమరాంభ, మల్లికార్జున స్వామి ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించిన ఎద్దుల బండి పై ఊరేగింపుగా బౌరాపురం దేవాయానికి చేర్చారు. మహాశివరాత్రినాడు శివ పార్వతుల కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తీ చేశారు. ఆదివాసీ సంస్కృతి కళారూపాల ప్రదర్శనకు చర్యలు తీసుకున్నారు. భోజన వసతి,జాతర ఏర్పాట్లను అధికారులు, చెంచు నాయకులు పర్యవేక్షణ చేస్తున్నారు. చెంచుల సౌకర్యార్థం ప్రత్యేకంగా బస్సులు నడుపుతూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో వివిధ ప్రాంతాల నుండి చెంచులు భారీ ఎత్తున తరలిరావడంతో చెంచుపెంటల్లో పండుగ వాతావరణం నెలకొంది.

## నేడు మహాశివరాత్రి సందర్భంగా భక్త మార్కండేయ శివాలయంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నేడు బుధవారం పార్వతి పరమేశ్వరుల కల్యాణం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని. ఆలయ అధ్యక్షుడు వనం పర్వతాలు దంపతుల ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకం, పార్వతి పరమేశ్వరు దంపతులకు మంగళ స్నానాలు. లోక కళ్యాణార్థం రుద్రహెూమం చేశారు. మహిళ సంఘం ఆధ్వర్యంలో మహిళలు అందరూ గాజులతో అలంకరించుకొని గోరింటాకు అలంకరణ. బుధవారం సాయంత్రం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా భజనలు కోలాటాలతో ఆలయానికి తీసుకువచ్చి రాత్రి 10.30 కి ప్రముఖ కూచిపూడి నృత్యకారిణి కపిలవాయి అక్షర గారిచే ఆలయంలో నృత్య ప్రదర్శన ఉంటుందని తెలిపారు. అనంతరం పార్వతి పరమేశ్వరుల దివ్య శాంతి కల్యాణ మహోత్సవం జరుగుతుందని. కల్యాణంలో పార్వతి పరమేశ్వరుల తరపున పులిజాల శ్రీనువాసులు, కర్నాటి రాములు దంపతులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వనం పర్వతాలు, చిలువేరు ధనరాజ్, కర్నాటి రాములు, కర్నాటి నారాయణ, వనం వేణు, గుజ్జరి నర్సింహ, మాకం మల్లయ్య, ఇమ్మడి రమేష్, కర్నాటి నవీన్, శకుంతల, గీత లు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 19వ విడత పెట్టుబడి సాయం విడుదల

- రైతు అభివృద్ధి చెందినప్పుడే ఈ దేశం అభివృద్ధి చెందినట్టు - జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మంగళవారం రోజు మిడ్జిల్ మండల కేంద్రం చౌరస్తాలో మిడ్జిల్ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, మహిళలు పాల్గొని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు అట్టడుగు అణగారిన ప్రజలకు చేరువయ్యేలా, దేశ ప్రజలు సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని, రైతు బాగున్నపుడే ఈ దేశం బాగుపడుతుంది అనే సదుద్దేశంతో, భారతదేశంలో ఉన్న ప్రజలకు మాత్రమే కాకుండా ప్రపంచ దేశాలకు సైతం అన్నం పెడుతున్న అన్నదాతను ఆదుకోవాలని, రైతు అభివృద్ధి చెందాలని ప్రధానమంత్రి కిసాన్ దేశంలోని అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించేందుకు అమలు చేస్తోన్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 19వ విడత నిధులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విడుదల చేశారు అని రాజేశ్వర్ అన్నారు. నరేష్ నాయక్ మాట్లాడుతూ.. బిహార్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ భాగల్‌పుర్‌లో సోమవారం జరిగిన కార్యక్రమం వేదికగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 19వ విడత పెట్టుబడి సాయం విడుదల చేశారనీ ఆయన అన్నారు. మొత్తం 9.8 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 22 వేల కోట్లు విడుదల చేశారనీ అన్నారు. ఒక్కొక్క రైతు ఖాతాలో రూ.2 వేల చొప్పున జమ కానున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మండల బిజెపి ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు అంజి, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, వస్పుల ఆంజనేయులు, శేఖర్, సైదులు, శివ శంకర్,అరవింద్, జంగయ్య, వెంకటేష్ నాయక్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి



**అడ్డాకుల,మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రంలో మండల మాజీ రైతు బంధు అధ్యక్షుడు బి.తిరుపతి రెడ్డి,లక్ష్మీ సరిత ల కుమారుడు శ్రీనాథ్ రెడ్డి, మేఘనల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి మంగళవారం మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మాజీ మంత్రి వెంట మాజీ జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, అడ్డాకుల మండల సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, జడ్పీ మాజీ కో ఆప్షన్ పొన్నకల్ మహిమూద్, పెద్దమందడి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేణు యాదవ్, అడ్డాకుల మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, బిఆర్ఎస్ పార్టీ అడ్డాకుల మండల మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, మాజీ సర్పంచ్ కోట్ల వెంకటేష్, త్యాట తిరుపతయ్య, దయాకర్, శ్రీధర్, భీమ్ రెడ్డి, రఘువర్ధన్, బొడ్డు రమేష్, కాటం శ్రీనివాస్ గౌడ్, మన్యం బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో చికెన్ మేళాకు అపూర్వ స్పందన




**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** చికెన్ తింటే బర్డ్ ఫ్లూ వస్తుందనే అపోహలను తొలగించడానికి మంగళవారం సాయంత్రం అడ్డాకుల మండల కేంద్రంలోని సంత బజారులో డైమాండ్ పౌల్ట్రీ అధినేత ఖాజా మైనొద్దీన్ నిర్వహించిన ఉచిత చికెన్, ఎగ్ మేళా విజయవంతం అయ్యింది. చికెన్ ప్రియులు ఎగబడి ఉచిత చికెన్ ఫ్రై, గుడ్లను పొందారు. 200 కిలోల చికెన్ ఫ్రై, 2000 గుడ్లు నిమిషాల వ్యవధిలోనే అయిపోయాయి. ఒకవైపు బర్డ్ ఫ్లూ భయంతో అమ్మకాలు లేక చికెన్ షాపులు వెలవెల పోతుండగా ఉచిత చికెన్ మేళాలో జనాల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ సందర్భంగా మైనొద్దీన్ మాట్లాడుతూ చికెన్ తింటే బర్డ్ ఫ్లూ రాదని తెలిపారు. ప్రజలు అపోహలు వదిలి చికెన్ గుడ్లను తినాలని ఆయన కోరారు.

## ఐజ మండలంలో విద్యుత్ ఘాతంతో లైన్మెన్ తిరుమలేష్ మృతి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండల పరిధిలోని ఏ క్లాస్ పురం మరియు దేవబండ గ్రామాలకు లైన్మెన్ గా పనిచేస్తున్న తిరుమలేష్ (35) అనే విద్యుత్ ఉద్యోగి మంగళవారం రోజున ఏ క్లాస్ పురం గ్రామంలో విద్యుత్ పని నిమిత్తం ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు చేస్తుండగా అనుకోని విధంగా విద్యుత్ ఘాతానికి గురై ట్రాన్స్ఫార్మర్ కట్టపై నుండి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలంలో పక్కనే ఉన్న మరొక వ్యక్తి కింద పడిన వెంటనే దగ్గరలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాగ అప్పటికే ప్రాణాధారాలు ఏమి కనిపించడం లేదని మృతి చెందినట్లు వైద్యులు అన్నారు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఈ విషయమై అధికారులను వివరణ కోరగా ఐజ విద్యుత్ అధికారి ఏడి గోవిందు మాట్లాడుతూ జరిగిన ఘటనకు చింతిస్తున్నము ఇలా జరగడం చాలా దురదృష్టకరం మామూలుగా ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు చేసే సమయంలో ఇలాంటి పొరపాట్లు చేయకుండా గా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని కానీ ఎక్కడ పొరపాటు జరిగిందో ఎంక్వయిరీ కమిటీ వేసి బాధ్యులైన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని మృతుడికి విద్యుత్ శాఖ నుండి రావలసిన ఎక్స్గ్రేషియా మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం తదితర వాటిని త్వరితగతిన జరిగేలా సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తామని అన్నారు. ఈ ఘటనపై ఐజ మండల ఎస్సై మాట్లాడుతూ అధికారులతో పూర్తి విచారణ జరిపి తగ్గు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజా సంఘాల నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు తదితరులు కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో వేతనాలు చెల్లించాలి

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్**




**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలను నిరంతరం పరిశుభ్రత చేస్తూ పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ సమావేశం అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షతన జరిగిందని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ.. 2025 జనవరి నెల నుండి గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు నేరుగా రాష్ట్ర ప్రభుత్వం అకౌంట్ లలో జమ చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి రెండు నెలలు కావస్తున్న వేతనాలు అకౌంట్ ద్వారా చెల్లించాలనని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఎస్. టి. ఓ లలో నిలిచిపోయిన కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని, పంచాయతీల బ్యాంకు ఖాతాలను ఫ్రీజింగ్ తీసివేయాలని, ఎండలు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక పూట పని కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికులకు ఒక పూట మాత్రమే పని చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12, 769 గ్రామపంచాయతీలలో వివిధ రకాల పారిశుధ్య పనులు చేస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్న కార్మికులను ప్రభుత్వము గుర్తించడం లేదని కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్మికులకు ఇచ్చిన హామీని ప్రతినెల జనవరి నుండి నేరుగా కార్మికుల ఖాతాలో ఒకటో తారీకు నాడు జమ చేస్తామన్న వేతనాలు వెంటనే జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని అమలు చేయకుండా రెండు నెలల నుంచి కాలయాపనం చేస్తుందని వెంటనే కార్మికుల అకౌంట్లో జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.కార్మికుల పని వేళల్లో మరణిస్తే ఇన్సూరెన్స్ సౌకర్యం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏ కార్మికునికి ఎలాంటి ప్రమాదము జరిగిన 15 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామన్న మాటను ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేసి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ము మార్చి నెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో పెరుగుతున్న ధరల కనుగుణంగా పంచాయతీ కార్మికుల జీతభత్యాలు పెంచే విధంగా బడ్జెట్ కేటాయించి నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని బడ్జెట్ కేటాయింపులు జరగాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. నిరంతరం గ్రామాలను పారిశుద్ధ్యము చేస్తూ పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల బాగోగులు పట్టించుకునేటట్టు బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని ఆశిస్తున్నామని ఒకవేళ ప్రభుత్వమే అలాంటి చర్యలు చేపట్టకపోతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యచరణ రూపొందించి ఆందోళన పోరాటాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశు మల్లేష్ కోశాధికారి చిట్టెమ్మ మా పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బాలస్వామి తిమ్మయ్య సుల్తాన్ నిరంజన్ ఇసాక్ వెంకటేష్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- ప్యాసింజర్ల దగ్గర ఎక్కువ డబ్బులు వసూలు చేయరాదు. : ఎస్పి యోగేష్ గౌతం**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్లు రోడ్డు నియమాలు పాటించాలనీ జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆటో డ్రైవర్లకు మంగళవారం సాయంత్రం ఎస్పీ యోగేష్ గౌతమ్ తన కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇచ్చారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రతి ఒక్క ఆటో డ్రైవరు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించా లని సూచించారు. అలాగే ప్యాసింజర్ల వద్ద ఎక్కువ చార్జ్ తీసుకోవడం జరుగుతుందని నా దృష్టికి వచ్చినందున ప్రతి ఒక్కరూ జిల్లా కేంద్రంలో ఒకే రేటు పై డబ్బులు తీసుకోవాల ని సూచించారు. ఇకనుండి త్వరలో ప్రతి ఒక్క ఆటోకు ఆటో కోడ్ నెంబర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆటోలలో స్కూల్ పిల్లల్ని లేదా ప్యాసింజర్లను, కూలీలను పరిమితికి మించి ఎక్కించుకోరాదని సూచించా రు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్ ధరించాలని, సరఫ్ బజార్ తో పాటు పట్టణంలోని రద్దీ గల ప్రాంతాలలో ఎక్కడ రోడ్డుపై ఆటోలు ఆపి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించరాదని సూచించారు. టౌన్ లో రాష్ డ్రైవింగ్ చేయ రాదని, ప్రయాణికులను సుర క్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని వారికి తగిన గౌరవం ఇవ్వాలని సూచించా రు. అదేవిధంగా డ్రైవర్లకు టౌన్ లో డ్రైవింగ్ చేసే సమ యంలో ఏమైనా సమస్యల ఉన్నాయని అడిగి తెలుసు కున్నారు. వారు సరప్ బజార్ రోడ్ కి వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని ఎస్పిని కోరారు. ఎస్పీ అందుకు సరబ్ బజార్ వన్ వే చేయడం జరుగు తుందని ఎవరైనా వెళ్లాల నుకుంటే ఓల్డ్ బస్ స్టాండ్ నుంచి సరబ్ బజార్ రోడ్లోకి వెళ్లవచ్చు కానీ మెయిన్ చౌక్ నుండి సరబ్ బజార్ కి వెళ్లడా నికి వీల్లేదని సూచించారు. వన్ వే ఆ రూట్లో వెళ్లడానికి అవకాశం ఇచ్చినందున ఎస్పీ కి ఆటో డ్రైవర్లంత కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్,ఆర్టీవో మేఘ గాంధీ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలకు అండగా షీ టీం పోలీసులు..



**కోస్గి మేజర్ న్యూస్:** జిల్లాలో అమ్మాయిలను, మహిళలను ఎవరైనా వేధించిన, శారీరకంగా మానసికంగా హింసించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని నారాయణపేట షి టీం పోలీసులు తెలిపారు.మంగళవారం గుండుమల్ జిల్లా పరిషత్ పాఠశాలలో నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు షి టీమ్ పోలీసులు విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు,జె చదువుపై శ్రద్ధ, టి సేఫ్ ఆప్ మొదలగు వాటి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ ఆడపిల్లలు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టి సేఫ్ ఆప్ ప్రతి ఒక్క మహిళ వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే మహిళలకు విద్యార్థులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి షీ టీం పోలీసులను సంప్రదించి వారి సమస్యలు తెలపాలని కోరారు. అట్టి విద్యార్థుల వివరాలు గోప్యంగా ఉంచి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా స్కూళ్లకు వివిధ గ్రామాల నుండి విద్యార్థినిలు వస్తుంటారని వచ్చి పోయే సమయంలో ఎవరిని గుడ్డిగా నమ్మవద్దని తమ వ్యక్తి గత వివరాలను, విషయాలను, ఫోటోలను సోషల్ మీడియాలో గాని ఇతరులకు గాని షేర్ చేయరాదని, ఫోటోలను అడ్డుపెట్టుకుని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకొవలని సూచించారు. ఎవరైనా భయభ్రాంతులకు గురిచేసిన, పరువు పోతుందని భయపడకుండా ధైర్యంగా షీ టీం పోలీసులకు సెల్ నెంబర్ 8712670398కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, భరోసా టీమ్ ప్రమీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం కేసు నమోదు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మహిళ అదృశ్యమైన సంఘటన పోమాల గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పోమాల గ్రామానికి చెందిన మందుల వెంకటమ్మ భర్త అంజయ్యల చిన్న కూతురు వనజ(28)ను గత 13సంవత్సరాల క్రితం జడ్చర్ల మండలం గంగాపురం గ్రామానికి చెందిన బండపల్లి లక్ష్మయ్యకు ఇచ్చి వివాహం జరిపినారు.వనజకు ఇద్దరు మగ సంతానం గలరు.ఈనెల 23వ,తేదీన గంగాపురం నుండి పోమాల గ్రామంకు వనజ ఇద్దరు కుమారులతో వచ్చింది.ఆరోజు రాత్రి కుటుంబంలో అందరూ కలసి భోంచేసి పడుకున్నారు.ఉదయం నుండి వనజ కనబడక పోయేసరికి బంధువులకు,తెలిసినవారిని అడిగిన వనజ ఆచూకీ లభించలేదు,వనజ తల్లిదండ్రులకు జడ్చర్ల మండలం గంగాపురం గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల రాజు అనే వ్యక్తిపై అనుమానం ఉందని,వనజ తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని,దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దాసర్ దొడ్డి గ్రామంలో చేపల వేటకు వెళ్లి చెరువులో మునిగి వ్యక్తి మృతి చెందాడు. గ్రామానికి చెందిన చిన్నరాంమోళ్ల బొజ్జి లింగన్న మంగళవారం ఉదయం చేపల వేటకు గ్రామ సమీపంలోని బాపనోని చెరువుకు చేపల వేటకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు చెరువులో ఫిట్స్ రావడంతో నీటిలో మునిగి మృతి చెందాడు. మృతునికి ముగ్గురు కుమారులు ఉన్నారు. మృతుని మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## చికిత్స పొందుతూ పారిశుద్ధ్య కార్మికురాలు మృతి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ దినసరి కార్మికురాలుకు ప్రమాదవశత్తు చీరకు నిప్పు అంటుకొని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గురుకుంటలో చోటు చేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గురుకుంట గ్రామానికి చెందిన బ్యాగరి చెన్నమ్మ(85) గ్రామపంచాయతీ దినసరి కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్నది. ఈనెల 14వ,తేదీన విధి నిర్వహణలో భాగంగా గ్రామంలో గల చెత్తకు నిప్పంటించగా ప్రమాదవశత్తు చెన్నమ్మ చీరకు నిప్పంటుకొని శరీరంపై తీవ్ర కాలినగాయాలు అయ్యాయి.చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించగా,అక్కడే చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు,చెన్నమ్మ కుమారుడు ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు,ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన తెలుగు పెద్ద నాగన్న అనారోగ్యం తో మంగళవారం చనిపోవడం తో అడ్డాకుల మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపి అంత్య క్రియల కోసం ఆర్థిక సాయం ను తన ప్రతినిధుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు చంద్ర మోహన్ రెడ్డి, ఖాజా ఘోరీ, బొడ్డు రమేష్, బొడ్డు శ్రీనివాసులు, నరేష్, నాగరాజు, పద్మమ్మ లు మృత దేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని గుడిబండ మండల పరిషత్ ఉన్నత పాఠశాల గుడిబండలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఈవో గా ఇందుమతి, ఎంఈఓ గా యోగేశ్వరి, హెచ్ఎం గా యామిని వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా అటెండర్లుగా, వివిధ బాధ్యతల్లో 37మంది విద్యార్థులు విధులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మండలం ఎంఈఓ వి.కురుమూర్తి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివకుమార్, ఉపాధ్యాయులు సుకన్య, సౌజన్య, బాలచంద్రుడు, ధనలక్ష్మి, మంజుల, మల్లేశ్వరి, సీఆర్పీ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అంబటిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠ్యాంశాలను బోధించి సందర్శకులను ఆకట్టుకున్నారు.ఆర్జేడిగా ఎస్కే సమీర్, కలెక్టర్గా నాగలక్ష్మి , డీఈవో ఎండి నజీర్, ప్రధానోపాధ్యాయులుగా టి ఈశ్వర్ వ్యవహరించారు. చాత్రోపాధ్యాయులు చక్కగా ప్రావీణ్యాన్ని కనబరుచుతూ విద్యా బోధన చేశారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె జ్యోతి రాణి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ ప్రణాళిక బద్దంగా చదువుకుంటూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఇప్పటూరు ప్రాథమిక పాఠశాలలో,మండల కేంద్రంలోని సూర్యతేజ విద్యాలయంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి,స్వయం-పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఇప్పటూర్ ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ గా రిషి,డీఈవోగా శశివర్ధన్, ఎంఈఓగా శ్రావ్య,హెచ్ఎంగా అనూషలు వ్యవహరించగా. సూర్యతేజ విద్యాలయంలో కలెక్టర్ గా కీర్తన,డీఈవోగా నవ్య,ఎంఈఓగా పల్లవి,హెచ్ఎంగా హర్షవర్ధన్,కరస్పాండెంట్ గా రాధిక వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల పరిధిలోని ఏదుట్ల జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవంవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు కలెక్టర్ గా గోపీనాథ్ డి ఈ ఓ గా నందిని ఎంఈఓ గా నరేష్ఠా హెచ్ఎం గా భవాని తోపాటు 35 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయులు ఉన్నారు ఉపాధ్యాయులుగా మంచిగా వ్యవహరించినందుకు మొదటి బహుమతి సౌమ్య రెండో బహుమతి సంజన మూడో బహుమతి దునుష గెలుచుకున్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శాయిన్ పేట ప్రథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా డీఈవోగా తేజస్విని, ఎంఈఓ గా శిరీష, హెచ్ఎం గా దిలీప్ విధులను నిర్వహించారు. తరగతి గదుల యందు చాత్రోపాధ్యాయులు బోధనోపకరణముల సహకారంతో చక్కని ప్రావీణ్యాన్ని కనబరుచుతూ పాఠ్యాంశాలను బోధించి సందర్శకులను ఆకట్టుకున్నారు. అంబటిపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం జ్యోతిరాణి పాఠశాలలను సందర్శించి విద్యార్థులను అభినందించారు.విద్యార్థులు చిన్నతనం నుంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏడవ తరగతి విద్యార్థి తరు ణ్ ప్రథమ బహుమతి, ఐదవ తరగతి విద్యార్థిని వర్ష లను అభినందించి హెచ్ఎం గణేష్ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గణేష్, ఉపాధ్యాయ బృందం నాగేశ్వరి, రాము,రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని గ్లోబల్ విజన్ గ్రామర్ స్కూల్ లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్వయంపాలన దినోత్సవం లో ప్రధానోపాధ్యాయులుగా దినేష్, ఎంఈఓ గా విశాల్ , డీఈఓ గా లావణ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు, ఉపాధ్యాయులు పూజ, సన, అంజలి,స్వప్న తదితరులు పాల్గొన్నారు.



**గుండుమాల్ మేజర్ న్యూస్:**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళా తోటి విద్యార్థులకు పాఠాలు చెబుతూ ఆకట్టుకున్నారు.మంగళవారం గుండుమల్ మండల కేంద్రంలోని వికాస్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ గా జి శివకుమార్ జిల్లాకలెక్టర్ గా జి. అక్షయ డీఈవోగా జి.అవంతిక ఎంఈఓ గా కె మహేష్ పిఈటి గా జి.అరవింద్ తో పాటు మరో పది మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈసందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు గా మరి వారి స్నేహితులకు పాఠాలు బోధించడం ఆనందాన్ని కలిగించిందని అన్నారు.ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు కలుగుతాయని అన్నారు.అనంతరం విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రేష్మ బేగం, అశ్విని, సరళ తదితరులు పాల్గొన్నారు.



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మున్ననూరు యుపిఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు కలెక్టర్ గా మల్లేశ్వరి డి ఈ ఓ గా అజయ్ కుమార్ ఎం ఈ ఓ గా యోగేశ్వరి హెచ్ఎం గా చంద్రశేఖర్ గౌడ్ లు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ పాఠశాల హెచ్ఎం ఎస్ శ్రీనివాసరావు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత ప్రభువు చించోడ్ అభిమన్యు రెడ్డి.



రాజాపూర్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని రాఘవపూర్ లో శివ స్వాములకు అన్నదానం చేసిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి.ఈ కార్యక్రమంలో యువసేన మండల నాయకులు దేగవత్ రవీందర్ నాయక్,శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నాగపూర్ గ్రామంలో బి.ఆర్.ఎస్ జెండా పునర్నిర్మాణం



**రేవల్లి మేజర్‌న్యూస్:** నాగపూర్ గ్రామంలో బిఆర్ఎస్‌పార్టీ జెండాను పునర్నిర్మించారు. గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు,యువకులు కలిసి బి ఆర్ ఎస్ నూతన పార్టీ దిమ్మె నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసి శ్రీశైలం, మాజీ ఉప సర్పంచ్ సునీత వెంకటేష్, పార్టీ అధ్యక్షులు కుర్మయ, పార్టి ముఖ్య నాయకులు,మరియు కార్యకర్తలు, బొందయ్య , లింగస్వామి, యాలాల చందు,చిట్టి రాజుల నరసింహ, జనయ, పర్వతాలు, సురేష్, రామకృష్ణ, తలారి అంజి, రాంబాబు, శంకరయ్య, ఈశ్వరయ్య ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి కేసు నమోదు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన సంఘటన నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సిద్దోటం గ్రామానికి చెందిన ఎరుకలి రాజు వృత్తి ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్ మంగళవారం విధి నిర్వహణలో భాగంగా మహబూబ్ నగర్ నుండి ప్రయాణికులతో నవాబుపేటకు వచ్చి తిరుగు ప్రయాణంలో మహబూబ్ నగర్ వెళ్తుండగా,మండల కేంద్రంలోని చౌరస్తాలో ఎదురుగా హోమిని కారుతో చౌడపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తి అజాగ్రత్తగా వచ్చి రాజు నడుపుతున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టి రాజుపై రాయితో దాడి చేశాడని,రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని,దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పారదర్శకంగా పూర్తిచేయాలి : జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని మంగళవారం రోజున కలెక్టర్ సందర్శించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన పనులకు సంబంధించి ఎస్టిమేషన్ విధానం, పనుల అమలు, చెల్లింపు వివరాలను సమీక్షించి అన్ని వివరాలు ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. మండలంలో ఇప్పటి వరకు హరితహారం కింద నాటిన అవెన్యూ ప్లాంటేషన్ మొక్కల వివరాలు, వాటి నిర్వహణకు జరిగిన ఖర్చులను సమీక్షించారు. ఎన్ఆర్ఈజీఎస్ క్రింద అవసరమైన మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ నిధుల్లో 60% వ్యవసాయ అనుబంధ పనులకు కేటాయించాలన్నారు. మెజర్‌మెంట్ బుక్, మస్టర్ రోల్‌ను పరిశీలించి,అన్ని రిజిస్టర్లు స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ కింద చేపట్టిన అన్ని పనులను ఆన్లైన్‌లో నమోదు చేయడంతో పాటు, పనుల పురోగతికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు ఎంపీడీఓ కార్యాలయంలో వర్షపు నీతిని ఓడిసి పట్టి భూగర్భ జలాల పెంపుదల కోసం రూ. 30 వేలతో నిర్మిస్తున్న ఇంకుడు గుంత పనులను పరిశీలించారు. పనుల నాణ్యతపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎంపీడీఓ అజార్ మొహిముద్దీన్, ఏపీఓ శివ జ్యోతి, టీఏ లు కృష్ణయ్య, లావణ్య, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు రైతుల డబ్బులు జమ చేయాలి

**- చెరుకు కు మద్దతు ధర ప్రకటించాలి.**
**- చెరుకు రైతుల సమస్యల పరిష్కరించుకుంటే ఆందోళన చేస్తాం.**
**- చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిఎస్. గోపి.**



**అమరచింత, మేజర్ న్యూస్:** చెరుకు పంటలను కొనుగోలు చేసిన కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం తక్షణమే రైతుల ఖాతాలలో డబ్బులను జమ చేయాలని చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిఎస్ గోపి, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఎండి. జబ్బార్ లు డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ కు చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిఎస్. గోపి, ఎండి. జబ్బార్ లు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని చెరుకు రైతులందరూ కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ కి చెరుకు పంటలను విక్రయించి 4 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఆ రైతులకు డబ్బులను ఖాతాలలో జమ చేయడం లేదని ఆరోపించారు. లక్షల రూపాయలను ఖర్చుపెట్టి చెరుకు పంటలను అందిస్తే రైతుల పట్ల షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిలరంగ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతుల దగ్గర నుంచి చెరుకును కొనుగోలు చేసిన 15 రోజులలోనే రైతుల ఖాతాలలో డబ్బులను జమ చేయాలి. కానీ రైతుల ఖాతాలలో డబ్బులను జమ చేయకుండా రైతులకు నష్టం కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారని వారు ఆందోళన చెందారు. 2010-11 సంవత్సరంలో చెరుకు పంటలను వేయాలని ఫ్యాక్టరీ యాజమాన్యం రైతుల దగ్గరకు వచ్చి కోరగా అప్పటినుంచి నేటి వరకు రైతులు చెరుకు పంటలను మాత్రమే సాగుచేసి అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని వారు విచారం వ్యక్తం చేశారు. అప్పట్లో యాజమాన్యం చెరుకు రైతులకు డ్రిప్పు సబ్సిడీ, విత్తని సబ్సిడీ, పెట్టుబడి సాయం అందించి రైతులను అన్ని రకాలుగా ఆదుకున్నారు. కానీ రైతులకు సహకారం అందించిడం లేదని అన్నారు. ఎరువుల ధరలు మార్కెట్లో మండిపోతున్నావని రైతులు ఆ ఎరువులను కొనలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని జిఎస్ గోపి విచారం వ్యక్తం చేశారు. రైతులకు ఇప్పటివరకు కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యాజమాన్యం డబ్బులను రైతుల ఖాతాలలో వేయకపోవడంతో నష్టపోతున్నారని తెలిపారు. రైతులకు 16% వడ్డీతో ఖాతాలలో డబ్బులను జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెరుకు రైతుల ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టుతామని యాజమాన్యానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెరుకు రైతు సంఘం జిల్లా నాయకులు అరుణ్ కుమార్, వెంకట్ రాములు, వెంకటేశ్వర్లు, శివలక్ష్మి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ క్రీడాకారిని సన్మానించిన విశ్రాంత పిఈటి బి.గోపాలం





**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి.మల్లారెడ్డి,బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 9న నారాయణపేట జిల్లా స్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలు వడ్వాట్ మట్టి రోడ్డులో బాలబాలికలకు నిర్వహించిన 10 కిలోమీటర్లు పోటీలలో మండల పరిధిలోని యర్సన్పల్లి గ్రామానికి చెందిన పేద రైతు శంకరప్ప జయమ్మ కూతురు కే. మల్లేశ్వరి 14 సంవత్సరాల లోపు బాలికల విభాగమున మౌంటెన్ సైకిలింగ్ పోటీలలో పాల్గొని ద్వితీయ స్థానం పొంది, రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైందని.తండ్రి శంకరప్ప సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, మా కూతురు కర్ని ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతూ ప్రతిరోజూ పాఠశాలకు సైకిల్ తొక్కుతూ పోతుందని, అందుకే పోటీలలో ద్వితీయ స్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని,మా కూతురు చదువుతోపాటు క్రీడలకు ప్రోత్సహిస్తున్నామని, కర్ని ఉన్నత పాఠశాల పిడి బి. రూప ప్రోత్సాహంతో క్రీడల్లో రాణిస్తుందని, మా కూతురు మల్లేశ్వరి క్రీడల్లో పాల్గొనుటకు అన్ని విధాల సహకారం అందిస్తామని తండ్రి శంకరప్ప తెలిపారు. కే. మల్లేశ్వరి మార్చి 7 నుండి 9 వరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆక్సిజన్ పార్కులో జరుగు రాష్ట్ర స్థాయి సైకిల్ పోటీలలో పాల్గొంటుందని పాఠశాల పిడి బి. రూప తెలిపారు. జిల్లా స్థాయిలోగెలుపొందిన మల్లీశ్వరి ని మంగళవారం జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, పిఈటి లు మీనా కుమారి, రమేష్ కుమార్ మక్తల్ లో ఘనంగా శాలువా మెడల్ తో సన్మానించి, అభినందించారు. రాష్ట్రస్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలకు ఎంపికైన మల్లీశ్వరిని, అందుకు కృషిచేసిన పాఠశాల పిడి బి.రూపను రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి.మల్లారెడ్డి, బి. విజయ కాంత్రావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, డి వై ఎస్ ఓ వెంకటేష్, పాఠశాల హెచ్ఎం వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ,గ్రామ ప్రజలు అభినందించారు.

## ఐజ మండలంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు చర్యలు తీసుకోని అధికారులు

**- మండల విద్యాధికారికి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్వి జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలో రోజురోజుకు ప్రైవేట్ పాఠశాలల ఆగడాలు మితిమీరిపోతున్నాయని వసతులకు మించిన ఫీజులు ప్రజల దగ్గర వసూలు చేస్తున్నారని మండల విద్యాధికారికి ఈ అధిక ఫీజులు వసూలు మరియు బస్సులలో సీట్ల పరిమితి కంటే ఎక్కువగా విద్యార్థులను తరలించడంపై చర్యలు తీసుకోవాలని మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో వినతి పత్రాన్ని అందజేసిన కురువపల్లయ్య అనంతరం మాట్లాడుతూ మండలం లోని ప్రైవేట్ స్కూలు యజమాన్యం ఆగడాలు రోజు రోజు కు పెరిగిపోతు ప్రైవేట్ పాఠశాలల్లో సరైన సదుపాయాలు లేకుండా సరైన విద్యా అర్హతలేని టీచర్లతో తక్కువ జీతాలు ఇస్తూ న్యాయ్యమైన విద్యను అందించకుండా కేవలం అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తూ విద్యార్థులను చిత్రహింసలు పెడుతున్నారు, తక్షణమే వారి పైన చర్యలు తీసుకోవాలి. అలాగే తక్షణమే ఎంఈఓ అట్టి పాఠశాలలను విజిట్ చేసి చర్యలు తీసుకోవాలి. ఈ అకాడమిక్ సంవత్సరం పూర్తి కావస్తుంది కాబట్టి స్కూల్ యజమాన్యాలు టెన్త్ క్లాస్ విద్యార్థులకు మొత్తం ఫీజు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో మరుగుదొడ్లు కనీసం బాలికలకు మూత్ర విసర్జన రూములు లేవు. ఆట స్థలాలు లేవు. రోడ్ల పక్కన స్కూల్స్ ఉండడం వలన సౌండ్ పొల్యూషన్ ఎయిర్ పొల్యూషన్ వల్ల విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులు. కొన్ని స్కూళ్లలో బాత్రూమ్స్ లేకపోవడం వల్ల టాయిలెట్ సమయంలో విద్యార్థులు బహిరంగ ప్రదేశాలలో గుంపులు గుంపులుగా వెళ్లి మూత్ర విసర్జన చేస్తున్నారు. ఫైర్ సేఫ్టీ లేదు. కాంపౌండ్ వాల్స్ లేవు. సరిపడా టీచర్లు లేరు. ఫీజుల కోసం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉదాహరణ కు ఐజ లోని కృషవేణి స్కూల్లో విద్యార్థిని ఫీజు కోసం చితుకబాదినారు. సమయపాలన పాటించడం లేదు. డి ఎడ్, బీ ఎడ్ లేని వారి మరియు టెట్ అర్హత లేనివారితో తక్కువ జీతాలు ఇచ్చి నాణ్యత లేని విద్యను బోధిస్తున్నారు. కావున దయచేసి మండలంలోని అన్ని ప్రైవేటు స్కూల్స్ పైన చర్యలు తీసుకొని ఫీజులు నియంత్రించాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల పట్టికను బహిర్గతంగా అయ్యేటట్టు బోర్డును పెట్టాలి. అదేవిధంగా స్కూల్ బస్సులలో పరిమిత సీట్ల కన్నా అదనంగా విద్యార్థులను గ్రామాల నుంచి బస్సులో నిలబెట్టుకుని తరలిస్తున్నారు. వెంటనే ఈ బస్సుల పైన చర్యలు తీసుకోవాలి అదేవిధంగా సీట్ల పరిమితికీ లోబడే విద్యార్థులను ఎక్కించాలి. తక్షణమే బస్సుల ఫిట్నెస్ లేని వాటిని సీజ్ చేయాలి అని జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు మత్తాలి, టౌన్ ప్రెసిడెంట్ మాల వీరేష్, పరుశరాముడు తదితరులు ఉన్నారు.

## శివస్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్** : శివరాత్రి సందర్భంగా శివస్వాములు శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనం కోసం ఇరుముడులతో బయలుదేరుతున్న సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చింతల హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి వీడ్కోలు పలికారు గురుస్వామి ధర్మయ్య యాదవ్,అంజిగురుస్వామి తోట.శ్రీను,బెంగాలీ.రఘు స్వాములు, సాదరంగా ఆహ్వానించి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని సన్మానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దీక్ష చేసిన స్వాములు సురక్షితంగా స్వామి దర్శనం చేసుకోవాలని కోరారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, నందిమల్ల. అశోక్, ఉంగ్లం తిరుమల్, నాగన్ యాదవ్, బండారు. కృష్ణ, దేవర్ల. నరసింహ, ప్రభాకర్, ఇమ్రాన్, చిట్యాల. రాము, ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు చింతల హనుమాన్ దర్శన అనంతరం రోడ్డుపై ఉన్న టీ స్టాల్ నందు నిరంజన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలసి టీ సేవించి అక్కడ ఉన్న ప్రజలను ఆప్యాయంగా పలకరించి సరదాగా గడిపారు టీ యజమానిని వ్యాపార వివరాలు అడిగి తెలుసుకొని స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొనందుకు అభినందించారు.

## నూతన తహసీల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్** : ఇటీవల అడ్డాకుల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శేఖర్ ను మంగళవారం తహసీల్దార్ కార్యాలయం లో మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దేవరకద్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు షఫీ అహ్మద్, సీనియర్ నాయకుడు దశరథ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు శరత్ కుమార్ రెడ్డి, మదనాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, పరుశురాములు, ప్రేమ్ కుమార్, హన్మంత్, రామన్న లు పాల్గొన్నారు.

## కందూరులో మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి

**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో జిల్లాకే తలమానికంగా వెలువందుతున్న మహిమాన్విత శైవ క్షేత్రం కందూరు రామలింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణకు దేవాదాయ శాఖ అధికారులు నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు, దేవాలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు వేసి, కోనేరులో కంచె ఏర్పాటు చేశారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం మంచినీటి ఏర్పాటు చేశారు. అదేవిధంగా అడ్డాకుల మండల కేంద్రంలో బిందెసేవ, కళ్యాణ విగ్రహాల ఊరేగింపు, నందికోలసేవ తదితర కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

## అడవి జంతువుల దాడిలో లేగదూడ మృతి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన రైతు పోతర్ల కుర్మయ్య లేగదూడపై అడవి జంతువులు దాడి చేసి హతమార్చినవి.రైతు పోతర్ల కుర్మయ్య కథనం మేరకు రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలంలో కట్టేసి ఇంటికి వచ్చాడు.అర్ధరాత్రి అడవి జంతువులు దాడి చేసి లేగ దూడను హతమార్చినవి,లేగదూడ విలువ రూ.20వేలు ఉంటుందని,ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు కుర్మయ్య కోరారు.

# రోడ్డు ప్రమాదాల కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలి

### - శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలి

### - నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్




**గద్వాల మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదాల కేసులను అన్ని కోణాలలో విచారించాలని అలాగే జిల్లా లో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత ఎస్సై పారదర్శకంగా విచారణ చేపట్టి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ట్రెస్పాస్ (అనుమతీ లేకుండా ఇతరులు భూమి లేదా ప్లాట్స్ లలో/ ఇండ్లలోకి వెల్లి కబ్జా చేయడం) కేసులలో శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. జిల్లా లో నమోదు అవుతున్న రోడ్డు ప్రమాదాల కేసులలో అన్ని కోణలలో విచారణ చేపట్టి అది నిజంగానే ప్రమాదమా లేక మరెదైన కుట్ర ఉన్నదా వంటి అంశాల పై లోతుగా విచారణ చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చెయ్యడం, హాట్ స్పాట్స్ గుర్తించి అవసరమైన చోట బారికెడ్స్, లైటింగ్, స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డ్ వంటివీ ఆర్ అండ్ బి వాళ్ళతో ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నమోదు అయిన ప్రతి ప్రాపర్టీ కేసును పెండింగ్ లేకుండా సరైన సాక్ష దారాలు సేకరించి చేదించాలని అన్నారు. సస్పెక్ట్స్, రౌడీ షీటర్ ల ఇండ్లను తరచు సందర్శించి నిఘా ఉంచాలని, శాంతి భద్రతలకు భంగం కల్గించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లా లో పేకాట శిబిరాలు ఎక్కడ జరిగిన నిఘా ఉంచి పట్టుకోవాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల పై కూడా జిల్లా లో నిఘా ఉంచాలని , మహిళల పై ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని , షి టీమ్, బ్లూ కోల్ట్స్ ద్వారా విద్య సంస్థలు పరసర ప్రాంతాల్లో మాఫ్టి లో ఉండి నిఘా ఉంచాలని అన్నారు.సైబర్ నేరాలలో ఫ్రీజ్ అయిన అమౌంట్ కోర్టు అనుమతి తో బాధితులకు అందజేయాలని అన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. నమోదు అయిన కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలనీ, పోక్సో, ఎస్సీ/ఎస్టి కేసులలో త్వరగా విచారణ చేపట్టి 60 రోజుల్లో కోర్టులలో చార్జ్ షీట్ చెయ్యాలని సూచించారు. రేపు శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలంపూర్ తో పాటు అవసరమైన దేవాలయాల దగ్గర బి /బి ను పకడ్బందీ గా ఏర్పాటు చేసుకోవాలని, రాబోయే లోక్ అదాలత్ లో రాజీకి అవకాశం ఉన్నా కేసులను సమీక్షించాలని ఆదేశించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. సమీక్ష అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ కేసులో ఒకరు మృతి చెందగా ప్రమాదానికి కారణమైన వాహనం ను గుర్తించి చేధించడం లో ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ రామకృష్ణ ను జిల్లా ఎస్పీ క్యాష్ రివార్డ్ తో అభినందించారు. ఈ సమావేశంలో డి .ఎస్పి వై.మోగిలయ్య, సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, గద్వాల్ ,ఆలంపూర్, శాంతి నగర్ సీఐ లు టి.శ్రీను, రవి బాబు, టాటా బాబు, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, డీసీ అర్బి ఎస్సై రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఐజలో గుడిసెలు ఖాళీ రోడ్డున పడ్డ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఐజ వివిధ రాజకీయ పార్టీల నాయకులు







**ఐజ మేజర్ న్యూస్** : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా అయిజ పట్టణం భరత్ నగర్ కాలనీ లో అనుమానాస్పదంగా రెండు గుడిసెలకు నిప్పు అంటుకుని గుడిసెలు పూర్తిగా కాలి బూడిద అయిన విషయం మన అందరికీ తెలిసినదే ఇలా బాధలో ఉన్న వారికి మేమున్నామంటూ ముందుకు వచ్చి సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు ప్రమాదం జరిగిన స్థలంలో ఉంటున్నవారి బాధతో, కట్టుబట్టలతో బయట పడిన సంగతి తెలుసుకొని వెళ్లి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ అయిజ శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు గాజులు అమ్ముకునేందుకు ఇక్కడకు వచ్చి ఇక్కడే గుడిసెలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. అయితే రాత్రికి రాత్రే గుడిసెలకు నిప్పంటుకోవడంతో గాజులు,బట్టలు,డబ్బులు అన్ని కాలి బూడిద అవ్వడంతో వారు దిక్కుతోచని స్థితిలో ఉండటంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సురేష్ గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ శెక్షావలి ఆచారి, ఐజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్ లు అక్కడకు చేరుకొని వారిని పరామర్శించి. ఐదు వేల రూపాయల నగదు, ఒక బస్తా బియ్యం అందించటం జరిగింది. అలాగే మరొకవైపు బిజెపి పట్టణ నాయకులు జిల్లా నాయకులు ఒక బియ్యం బస్తాతో మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్, రఘు గౌడ్, అశ్వ మారెప్ప, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్టులు మోసపూరితం..

### - సీనియర్ సివిల్ జడ్జి వీ రజని...

### - 15100 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్‌చేసి ఉచిత న్యాయ సలహాలు పొందండి...






**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** అపరిచితులు వీడియో కాల్ చేసి డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామని చెబితే భయభ్రాంతులకు గురి కావద్దని అసలు డిజిటల్ అరెస్టులు ఉండవు అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి విరజని అన్నారు మంగళవారం పెద్దమందడి మండలంలో వెల్టూర్ గ్రామంలో నీ బాలికల మహాత్మ జ్యోతిబాపూలే వెల్ఫేర్ స్కూల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు గురించి మరియు ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో , విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు మరియు కార్యక్రమము ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం పోక్సో యాక్ట్ మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం గురించి తెలియజేశారు అదేవిధంగా పిల్లలు మొబైల్ లో వీడియో గేమ్స్ ఆడుతూ గుర్తుతెలియని లింక్స్ ను క్లిక్ చేయరాదు అని అలా చేయడం వల్ల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను సైబర్ నేరగాళ్లు దోచుకుంటారని తెలియజేశారు తెలియజేశారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు మరియు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పుష్పలత సైకియాట్రిస్ట్ గారు మాట్లాడుతూ పరీక్ష సమయంలో పిల్లలు ఒత్తిడికి గురికాకుండా ఉదయం వ్యాయామం చేయాలని సూచించారు విద్యార్థులు టైం టేబుల్‌ను తయారు చేసుకొని చదువుకోవడం వలన మంచి ఫలితాలు పొందవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ లార్డ్స్ ఉత్తరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావని మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి

### - లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని లీడ్ డిస్టిక్ ఆఫీసర్ విజయ కుమార్ అన్నారు. ఈనెల 28 వరకు జరిగే వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మరియు ఎల్ డి యం విజయ్ కుమార్ వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత ఐశ్వర్యానికి బాట వివిధ రకాల సురక్షితమైన పొదుపు మార్గాలను ఎంచుకొని భవిష్యత్తు ఆర్థిక అవసరాలకు తగ్గట్టుగా పొదుపు చేసుకోవాలన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పిసిసి ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని పీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల కొరకు చేపట్టవలసిన పలు అంశాలపై చర్చించారు. విడుదల చేసిన బడ్జెట్ పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదనంగా మైనార్టీలకు బడ్జెట్ విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు మెగారెడ్డి పాల్గొన్నారు.

## విద్య,రక్షణ, బాల్య వివాహ నిర్మూలన పట్ల పాఠశాల విద్యార్థులకు అవగాహన

### - జిల్లా సఖి మహిళా విభాగం అధికారులు




**ఐజ రూరల్ న్యూస్ :** మంగళవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉత్తనూరు నందు విద్య, రక్షణ మరియు బాల్య వివాహ నిర్మూలన పట్ల జిల్లా సఖి ఉమెన్ వింగ్ ఇంచార్జ్ శోభ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా మహిళా సాధికారిక సభ్యులు చిట్టెమ్మ మాట్లాడుతూ ఇతర వ్యక్తుల వల్ల , అలాగే బయట తిరిగే ఆకతాయిల పట్ల తాగుబోతు వారి పట్ల కొన్నిసార్లు ఇంట్లో ఉన్న మన బంధువులను సైతం నమ్మడానికి వీలు లేదని కాబట్టి బాలికలు జాగ్రత్త గా ఉండాలని, ఫోక్సో చట్టం గురించి తెలియజేస్తూ విద్యలో ప్రతి విద్యార్థి మంచి ఫలితాలను సాధిస్తూ తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకురవాలని తెలియజేశారు. పాఠశాల ఆవరణలో గానీ, ఇతర ప్రదేశాల్లో గాని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే తమకు తెలియజేయాలని ఐజ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసచారి విద్యార్థులకు తెలియజేశారు. ప్రస్తుతం సమాజంలో మహిళలపై బాలికలపై జరుగుతున్న అఘూత్యాలను మీరు వార్తలలో ఇంకా వివిధ మాధ్యమాల్లో చూసి లేదా చదివే ఉంటారు. కాబట్టి అలాంటివి ఏమైనా మనకు ఇస్తే వెంటనే డయల్ 100 కి కాల్ చేయాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సోమశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కర్ణాటక నుంచి నీటి విడుదలతో రైతుల కళ్ళల్లో ఆనందం

**- ఎగువ రాష్ట్రం నుంచి నీటిని విడుదల చేయించిన అపర భగీరథుడు వాకిటి శ్రీహరి అంటూ కొనియాడుతున్నరైతులు**

**- భూత్పూర్, సంగంబండ రిజర్వాయర్లకు నీరు**



**మక్తల్ మేజర్ న్యూస్ :** జూరాల ప్రాజెక్టు క్రింద ఉన్న రైతుల పంటపొలాలకు నీటి అవసరాల నిమిత్తం తెలంగాణ కు ఎగువన ఉన్న నారాయణపూర్ డ్యామ్ నుండి నీటిని విడుదల చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మంత్రులు శ్రీధర్ బాబు జూపల్లి లతో కలిసి విన్నవించడంతో స్పందించిన కర్ణాటక ప్రభుత్వం.. సోమవారం సాయంత్రం నారాయణపూర్ డ్యామ్ నుంచి దాదాపు నాలుగు టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేయగా.. నియోజవర్గంలోకి నీరు ప్రవేశించడంతో రైతన్నలు ఊపిరి పీల్చుకున్నారు. జూరాల ప్రాజెక్టులో భాగంగా కృష్ణమ్మ దాదాపుగా పసుపుల ప్రాంతం వద్ద ఎండిపోయే పరిస్థితికి రావడంతో కర్ణాటక నుంచి నీటి విడుదలతో మళ్లీ జలకళ సంతరించుకుంది.



ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు 250 క్యూసెక్కులను భూత్పూర్ రిజర్వాయర్ కు, 400 క్యూసెక్కుల నీటిని సంగంబండ రిజర్వాయర్ కు పంపింగ్ చేయడంలో భాగంగా చిన్న గోపులాపూర్ వద్ద మోటర్లను ప్రారంభించారు. యాసంగి సీజన్లో వరి పంట పొలాలు ఎండిపోకుండా రైతులను ఆదుకునేందుకు ఎమ్మెల్యే ఏకంగా కర్ణాటక ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో మాట్లాడి నీరు విడుదల చేయించడంతో రైతన్నలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు చెబుతున్నారు. గతంలో సంగంబండ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయించేందుకు నానా ఇబ్బందులు పడే వాళ్ళమని, అయితే ఏకంగా కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి నీటిని విడుదల చేయించిన అపర భగీరథుడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని కొనియాడుతున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీపీ లు చంద్రకాంత్ గౌడ్, గడ్డం పల్లి హన్మంతు, కోళ్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయికోడ్ ఆనంద్, కట్ట సురేష్, కావలి శ్రీహరి ,కావలి తాయప్ప, శాలం ,వాకిటి శ్యామ్, గ్రామస్తులు,రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి




**పాలమూరు మేజర్ న్యూస్:** సైబర్ నేరాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి పాపిరెడ్డి అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికారసంస్థ మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో సైబర్ క్రైమ్ పై కోర్టు సిబ్బంది కి ఏర్పాటుచేసిన న్యాయ అవగాహన సదస్సు జిల్లా జడ్జి బీఫ్ పాపిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కొంత మంది తెలియక సైబర్ నేరగాళ్ల దోపిడీ కి గురై నష్టపోతున్నార ని ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ నేరగాళ్ల యాప్ లు ఓపెన్ చేయడం వల్ల డబ్బు కోల్పోతున్నారని తెలిపారు. తెలియని యాప్ లు,మెసేజ్ లు ఓపెన్ చేయొద్దని , ఫ్రాడ్ ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర, మొదటి అదనపు జిల్లా జడ్జి కళ్యాణ్ చక్రవర్తి, సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్ , ఐసిఐసి బ్యాంక్ మేనేజర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను రైతులకు చెరవేయాలి : అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**నారాయణపేట జిల్లా ప్రతినిధిమేజర్ న్యూస్ :** ప్రభుత్వం అమలు చేసే పథకాలను రైతులకు చేరే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని లోకల్ బాడీ జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ ఆదేశించారు. మంగళవారంకలెక్టరెట్ వీడియో కన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ శాఖపై వ్యవసా య అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ మాట్లాడుతూపీఎం కిసాన్ కొరకుపోర్టల్ లో నమోదు చేసుకున్న రైతుల వివరాలను వెరిఫై చేయాలని ఆదేశించా రు. అదేవిధంగా ఈ కేవైసీ చేసుకోని రైతులను ఈ కేవైసీ చేసుకునేల ప్రోత్సహించాలని సూచించారు. ఆధార్ సీడింగ్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు.క్రాప్ బుకింగ్ గురించి మాట్లాడుతూ జిల్లా లో పంటల నమోదు 28 శాత ముగా నమోదు జరిగింద న్నారు.. పంటల నమోదును ఆలస్యం చేయకుండా త్వరిత గతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రైతు భీమా డెత్ రికార్డు 4 రోజుల్లోగా చేయాలనిఅదే విధంగా డాక్యుమెంట్స్ 5 రోజుల్లోగా పోర్టల్ నందు అప్లోడ్ చేయాలని సూచిం చారు. రైతు భీమా క్లెయిమ్ లు త్వరగా చేయాలని, నామినీ అకౌంట్లలో డబ్బులు జమ చేయబడుటకుతగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతు భరోసా నందు డి బి టి కేసులు త్వరగాకరెక్ట్ చేసి అకౌంట్ నంబర్లనురైతు భరోసా పోర్టల్ నందు నమోదు చేయాలని సూచించారు.యూరియా లభ్యతను మొల్ మానిటర్ చేయాలనిఈ పాస్ ఆన్లైన్లో, భౌతిక నిల్వలు ఒకే విధంగా వుండా లనీ, ఎరువులఅమ్మకాలు ఈ పాస్ మెషిన్ లో మాత్రమే నిర్వహించాలనిఆదేశించారు. ఈ సమావేశంలో డి ఏ ఓ,జాన్ సుధాకర్,ఏ డి ఏ, ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

## మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు -రిజిస్ట్రార్ ఆచార్య డీ చెన్నప్ప



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. యూనివర్సిటీ పీజీ కాలేజీ పరీక్ష కేంద్రం లో పరీక్షల నిర్వహణ తీరు ను మంగళవారం రిజిస్ట్రార్ పర్యవేక్షించారు.రిజిస్ట్రార్ మాట్లాడుతూ,విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు ఒక ఐడి కార్డు తో పరీక్ష కేంద్రానికి రావాలని, బార్ కోడ్ పై వ్యక్తిగత వివరాలు సరి చూసుకోవాలని,ఏవైనా సందేహాలు ఉంటే సీ ఎస్ దృష్టికి తేవాలని, మాస్ కాపీయింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, పెరిగిన స్ట్రెంగ్త్ కు అనుగుణంగా వసతులు కల్పించాలని అన్నారు. పరీక్షల నియంత్రణ అధికారి డా. రాజ్ కుమార్ మాట్లాడుతూ ,మొదటి రోజు పరీక్షకు 20451 మంది విద్యార్థులకు గాను 1898 మంది హాజరయ్యారని, 133 మంది గైర్హాజరయ్యారని అన్నారు.పరీక్షల నియంత్రణ అధికారి డా రాజ్ కుమార్ చీఫ్ సూపరింటెండెంట్ డా మధుసూదన్ రెడ్డి ,పరిశీలకులు డా ప్రవీణ ,రిజిస్ట్రార్ తో పాటు పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757